ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 07.07.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్‌లో గ్రీన్ గ్రోత్ ఎకానమిక్ సమ్మిట్ –2026 'ది హైదరాబాద్ కలెక్టివ్ ' కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈరోజు ప్రారంభించారు.

2. వలస కార్మికుల పిల్లలకు అంగన్వాడి సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ అంగన్వాడి వాహనాలను ప్రారంభించింది.

3. హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగుల కోసం 'డైలీ షటిల్స్ ' సేవలను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ఉదయం లాంఛనంగా ప్రారంభించారు.

4. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు నేతృత్వంలోని ప్రతినిధి బృందం తమ అభిప్రాయాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఈరోజు వినతిపత్రం సమర్పించింది.

**భట్టి**

హైదరాబాద్‌లో జరిగిన గ్రీన్ గ్రోత్ ఎకానమిక్ సమ్మిట్ –2026 'ది హైదరాబాద్ కలెక్టివ్ ' కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. కృత్రిమ మేధస్సు అభివృద్ధిపై కీలక దిశానిర్దేశం చేశారు. పర్యావరణహిత ఏఐ , డేటా సెంటర్ల నిర్మాణంలో తెలంగాణ ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఏఐ మౌలిక సదుపాయాలు పర్యావరణానికి మేలు చేసేలా ఉండాలని , నీటి వనరుల వినియోగంలో బాధ్యతగా

వ్యవహరించాలని సూచించారు. ఏఐ పెట్టుబడుల ఫలాలు గ్రామీణ ప్రాంతాలు , యువతకు చేరేలా 'పీపుల్స్ క్రెడిట్' భావనను ముందుకు తీసుకువెళ్తున్నామని , ప్రజా సంక్షేమానికే ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

డెస్క్

**సీతక్క**

వలస కార్మికుల పిల్లలకు అంగన్వాడి సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ అంగన్వాడి వాహనాలను ప్రారంభించింది. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్డీలో మంత్రులు సీతక్క, వివేక్ ఈ సేవలను ప్రారంభించారు. మహిళా , శిశు సంక్షేమ శాఖ కార్మిక శాఖ సహకారంతో ఈ వాహనాలను రూపొందించింది. అంగన్వాడి కేంద్రాలు లేని ప్రాంతాల్లో నివసించే చిన్నారులకు పోషకాహారం , ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య సేవలు సహా అన్ని అంగన్వాడి సౌకర్యాలను ఈ మొబైల్ కేంద్రాల ద్వారా అందించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

డెస్క్

**పొన్నం**

హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగుల కోసం 'డైలీ షటిల్స్' సేవలను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ , హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రజారవాణా వ్యవస్థను బలోపేతం చేస్తోందన్నారు. ఐటీ ఉద్యోగుల ప్రయాణానికి ఈవీ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. లాస్ట్ మైల్ కనెక్టివిటీ మెరుగుపరిచేందుకు మెట్రో , ఆర్టీసీ, రైల్వే సేవలను సమన్వయం చేస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రవాణా సౌకర్యాలను విస్తరిస్తూ ప్రజా ప్రయోజనాల కోసం పలు సంస్కరణలు అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

డెస్క్

**బీజేపీ**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు నేతృత్వంలోని పార్టీ ప్రతినిధి బృందం హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా , సమర్థవంతంగా అమలయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు పార్టీ తెలిపింది. ఈ బృందంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డితో పాటు పలువురు సీనియర్ నాయకులు ఉన్నారు.

పిటిసి, హైదరాబాద్

**సంతాపం**

భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహా రెడ్డి మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఆయన తుదిశ్వాస వరకు నీతి, నిజాయితీతో ప్రజల కోసం పని చేశారని కొనియాడారు. గోదావరి జలాల సాధన , మూసీ పరిరక్షణ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. భూదానోద్యమానికి 300 ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చిన మానవతావాదిగా ఆయనను స్మరించారు.

డెస్క్

**అడ్లూరి లక్ష్మణ్**

ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు ప్రీ-ప్రైమరీ విద్యను అందిస్తోందని, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా , యశ్వంత్‌రావుపేటలో ఉపాధి హామీ పథకం నిధులతో కొత్తగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.

పీటీసీ, జగిత్యాల

**ఫుట్ బాల్**

తెలంగాణలో ఫుట్‌బాల్ అభివృద్ధికి యువ తెలంగాణ ఫుట్‌బాల్ లీగ్ తదుపరి సీజన్ నిర్వహణపై తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ సమీక్ష నిర్వహించింది. హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో ప్రైవేట్ ఫుట్‌బాల్ అకాడమీలు, క్లబ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లీగ్‌ను విస్తరించడం , ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం , బాలురు, బాలికలకు వివిధ వయోపరిమితి విభాగాల్లో పూర్తి స్థాయి పోటీల నిర్వహణపై చర్చించారు.

పీఎన్

**రైతులకు శిక్షణ**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా దేశీ ప్రోగ్రామ్ లో శిక్షణ పొందిన డీలర్లు రైతులకు సరైన సలహాలు అందించాలని ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి అన్నారు. జనకాపూర్ రైతు వేదిక లో డిప్లమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్పుట్ డీలర్స్ దేశికు వ్యవసాయ సహాయ సంచాలకుడు మిలింద్ తో కలిసి సర్టిఫికెట్లు అందజేశారు.

**పీటీసీ - ఆసిఫాబాద్**

**నాగర్ కర్నూల్ - కలెక్టర్**

నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని అటవీ గ్రామాల ప్రజల స్వచ్ఛంద పునరావాసం కోసం బాచారం వద్ద నిర్మిస్తున్న పునరావాస కాలనీ పనులను కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పరిశీలించారు.

**పీటీసీ – నాగర్ కర్నూల్**

**జాబ్ మేళా**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నిరుద్యోగ యువకులకు రేపు మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నామని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి నిర్మల తెలిపారు. డిగ్రీ పూర్తిచే సిన అభ్యర్థులు కలెక్టరేట్లోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.

పీటీసీ – రాజన్న సిరిసిల్ల

**నవోదయ**

జవహర్ నవోదయ పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరంలో ఆరో తరగతి ప్రవేశం కోసం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ నవోదయ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 31 వ తేదీ లోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, నవంబర్ 28వ తేదీన పరీక్ష జరుగుతుందని తెలిపారు.

**పీటీసీ – ఆసిఫాబాద్**

**చాక్లెట్ దినోత్సవం**

ఈరోజు అంతర్జాతీయ చాక్లెట్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. చాక్లెట్‌ను 1550లో మొదటిసారిగా ఐరోపాకు పరిచయం చేసిన రోజుకు గుర్తుగా దీనిని జరుపుకుంటారు. చాక్లెట్లు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు , వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యం.

డెస్క్

**ఏక్ పెడ్ మా కే నామ్**

ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటి , దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలోభాగస్వామి కావాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ , జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఏక్ పెడ్ మా కే నామ్ అమ్మ పేరుతో మొక్కను నాటడం జాతీయ విద్యార్థి పర్యావరణ పోటీ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.

**పీటీసీ – నల్గొండ**

**పాలీసెట్**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అగ్రహారం

శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన సీట్లలో ప్రవేశం కోసం రేపు

పాలీసెట్ 2026 అర్హత పొందిన విద్యార్థులు , పదో తరగతి పాస్ అయిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర చారి తెలిపారు.

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

**ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్**

నాగర్ కర్నూల్ లో రేపు రవాణ   శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తాలో నిర్మించిన నూతన జిల్లా రవాణ శాఖ భవన పనులను పరిశీలించారు.

**పీటీసీ – నాగర్ కర్నూల్**

**వికసిత్ భారత్ సేవా కార్యక్రమం**

భారత్ అభివృద్ధి పథంలో నడవాలంటే యువత భాగస్వామ్యం అవసరమనీ మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి అన్నారు.   మై భారత్ సంస్థ చేపట్టిన వికసిత్ ప్రచార కార్యక్రమంలో భాగంగా వికసిత్ భారత్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

**పీటీసీ – నల్గొండ**

**ఎస్ఐఆర్ – రాజన్న సిరిసిల్ల**

ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం రాజన్న సిరిసిల్ల జిల్లాలో విజయవంతంగా జరుగుతుందని, ఎన్యూమరేషన్ పారాలు పూర్తి చేసేందుకు  జిల్లావ్యాప్తంగా  హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ తెలిపారు.

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

**డీజీపీ సీవీ ఆనంద్**

డ్రగ్స్ నియంత్రణ క్రతువులో ఆంధ్రా , ఒడిశా, ఛత్తీస్ గఢ్, తెలంగాణ రాష్ట్రాలు సమన్వయంతో పని చేస్తున్నాయని పలువురు డీజీపీలు , ఎస్పీలతో కలిసి ప్రణాళిక రూపొందించామని డీజీపీ సీవీ ఆనంద్ చెప్పారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రహదారి భద్రత అవగాహన కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం జిల్లా పోలీసు కమిషనర్ సునీల్ దత్, జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

**PTC, KMM**

**హనుమకొండ కలెక్టర్**

హనుమకొండ జిల్లాలో వరి , పత్తి పంటలకు ప్రత్యామ్నాయంగా కందులు , పప్పు దినుసులు, కూరగాయలు, తదితర పంటల సాగును ప్రోత్సహించాలని హన్మకొండ  జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

పిటిసి, హనుమకొండ